సాక్షి
వనపర్తి
గురువారం । 13 । జూన్ । 2024



ప్రజల రుణం తీర్చుకోలేనిది
కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ప్రజల రుణం తీర్చుకోలేనిదని మంత్రి జూపల్లి అన్నారు.
వివరాలు 8లో ▸



ఏసీబీకి చిక్కారు..
పదో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు.
వివరాలు 8లో ▸

గరిష్టం/కనిష్టం
28.5 /24.3
వాతావరణం
రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

అమరచింత: మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నురుల్ నదీం తెలియజేశారు. పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులతో పాటు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

రామన్‌పాడులో 1,013 అడుగుల నీటి మట్టం

మదనాపురం: మండలంలోని రామన్‌పాడు జలాశయంలో బుధవారం నాటికి పూర్తి నీటి మట్టం 1,013 అడుగులకు చేరింది. జూరాల ఎడమ కాల్వ ద్వారా, సమాంతర కాల్వ ద్వారా వచ్చే నీటిని నిలిపివేశారు. తాగునీటి అవసరాల కోసం 20 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నామని ఏఈ సింగిరెడ్డి రనీల్‌రెడ్డి తెలియజేశారు.

ఆరోగ్య ఉపకేంద్రాల తనిఖీ



పెబ్బేరు రూరల్: మండలంలోని కంచిరావుపల్లి, రంగాపురం కిష్టారెడ్డిపేట, పెబ్బేరు ఏ–బి ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. గర్భిణులకు సకాలంలో టీకాలు వేయించి, టీకా సమీకరణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఆశాకార్యకర్త వద్ద ఇమ్యూనైజేషన్ డ్యూ లిస్టు ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఎంసీహెచ్ కిట్ మరియు యాప్ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యఅధికారులు జాల చంద్రయ్య, హెల్త్‌అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సాగు సందడి



అమరచింత మండలం చంద్రనాయక్ తండాలో విత్తనాలు నాటుతున్న రైతులు

పలకరించిన తొలకరి

- ఖరీఫ్ దుక్కులు సిద్ధం చేస్తున్న రైతాంగం
- ఉమ్మడి పాలమూరులో 19 లక్షలకు పైగా ఎకరాల్లో సాగు
- ఇప్పటివరకు 2,12,644 ఎకరాల్లో విత్తనాలు నాటిన రైతులు
- వరి వైపే అన్నదాతల మొగ్గు.. సబ్సిడీ విత్తనాల కోసం విజ్ఞప్తి

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: గత రబీ (ఎండాకాలం) సీజన్‌లో వర్షాభావానికి తోడు పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడులతో కుదేలైన రైతులు ఈ ఏడాది ఖరీఫ్ (వానాకాలం) సాగుపై అన్నదాతలు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈసారి వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతుండడంతో పాటు ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో రైతులు సాగుబాట పట్టారు. ఉమ్మడి పాలమూరు వ్యాప్తంగా దుక్కులు సిద్ధం చేసే పనిలో నిమగ్నం కాగా.. పలు ప్రాంతాల్లో ఇప్పటికే పలువురు విత్తనాలు సైతం విత్తారు. అయితే కోస్గి, అలంపూర్ తదితర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు పట్టుబడగా.. రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో పోలీస్, వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు అధికార యంత్రాంగం స్పందించి నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంతో పాటు సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉంచాలనే డిమాండ్ రైతాంగం నుంచి వ్యక్తమవుతోంది.

10.58 లక్షల మంది రైతులు..
19.44 లక్షల ఎకరాల్లో సాగు

ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్‌లో దాదాపు 10,58,774 మంది రైతులు 19,44,642 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుచేస్తారని వ్యవసాయశాఖ అంచనా. ఈ సీజన్‌లో ప్రతి ఏటా అంచనాకు మించి పంటలు సాగవుతున్నాయి. ప్రస్తుతం ఇప్పటివరకు ఉమ్మడి పాలమూరులోని ఐదు జిల్లాల్లో 2,12,644 ఎకరాల్లో పంటలు సాగు కాగా.. అధిక మొత్తంలో రైతులు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు పంటల సాగు ఊపందుకోనుంది. ప్రధానంగా వరి వైపే మొగ్గు చూపుతుండగా.. పత్తి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, రాగులు, ఆముదాలు తదితర పంటలు సాగు చేస్తున్నారు.

జిల్లాల వారీగా ఇలా..

■ మహబూబ్‌నగర్ జిల్లాలో పత్తికి సంబంధించి 1.80 లక్షల పత్తి విత్తన పాకెట్లు అవసరం కాగా.. 4,16,475 పాకెట్లు అందుబాటులో ఉన్నాయి. వరి విత్తనాలు 5,932 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. యూరియా 22 వేల మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అంచనా. ప్రస్తుతం 20,111 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయి. కాంప్లెక్స్ ఎరువులు 29 వేలు మెట్రిక్ టన్నులు వినియోగిస్తారనే అంచనా కాగా.. 25,241 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్పీ నిల్వలు తక్కువగా ఉన్నాయి. అయితే ఎరువులకు ఎలాంటి కొరత లేదని.. నెల వారీగా సరఫరాకు అనుగుణంగా నిల్వలు ఉన్నాయని.. రైతులు ఆందోళన చెందాల్సి అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

■ నారాయణపేట జిల్లాలో పత్తి విత్తనాలు 4.40 లక్షల పాకెట్లు అవసరం కాగా.. 3,70,000 పాకెట్లు అందుబాటులో ఉన్నాయి. వరి విత్తనాలు 14 వేల క్వింటాళ్లకు గాను ఆరు వేల క్వింటాళ్లు నిల్వ ఉన్నట్లు తెలుస్తోంది. ఎరువులకు సంబంధించి యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, ఎంఓపీ, ఎస్ఎస్పీ రైతుల అవసరాలకు మించి నిల్వ ఉన్నాయి.

■ జోగుళాంబ గద్వాల జిల్లాలో అన్ని రకాల పంటలకు సంబంధించి 3.20 లక్షల పాకెట్ల విత్తనాలు అవసరం కాగా.. అధికారులు తగినంతగా నిల్వ ఉంచారు. అదేవిధంగా 1.13 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులకు.. 53 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి.

■ వనపర్తి జిల్లాలో అన్ని రకాల ఎరువులు కలిపి 55,650 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ప్రస్తుతానికి 27362 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. విత్తనాలకు సంబంధించి తగినన్ని నిల్వలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,30,754 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండగా.. ఇప్పటి వరకు 23,569 మెట్రిక్ టన్నులను అందుబాటులో ఉంచారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించి తగినన్ని నిల్వలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఉమ్మడి పాలమూరులో పంటల సాగు ఇలా (ఎకరాల్లో)..

జిల్లా	రైతుల సంఖ్య	సాగు అంచనా	ఇప్పటివరకు సాగైంది
మహబూబ్‌నగర్	2,18,050	3,23,533	15,844
నారాయణపేట	1,70,000	4,20,000	89,000
నాగర్‌కర్నూల్	3,22,724	5,31,109	60,000
జోగుళాంబ గద్వాల	1,67,000	4,25,000	45,000
వనపర్తి	1,81,000	2,45,000	2,800
మొత్తం	10,58,774	19,44,642	2,12,644

నేల రకాన్ని బట్టి విత్తనాలు ఎంపిక చేసుకోవాలి..

రైతులు నేల రకాన్ని బట్టి విత్తనాలు ఎంపిక చేసుకోవడం కీలకం. విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తగా ఉండాలి. కల్తీ విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. పాలెం వ్యవసాయ పరిశోధన స్థానంలో నాణ్యమైన వరి, జొన్న, కంది, ఆముదాలు తదితర విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. మోతాదుకు మించి ఎరువులు, పురుగుల మందులు వాడడం మంచిది కాదు. దిగుబడులు తగ్గడంతో పాటు పంట పొలాల సామర్థ్యం తగ్గుతుంది. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించి సేద్యం చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు.

– డాక్టర్ మల్లారెడ్డి, ఏడీఆర్, పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్: కృష్ణవేణి చెరుకు పరిశ్రమ పరిధిలో 13 ఏళ్లుగా చెరుకుసాగు చేస్తున్నామని, యాజమాన్యం రైతులకు 30 రోజుల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రెండున్నర టన్నుల విత్తనం, రూ.10 వేల పెట్టుబడి సాయం అందించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న డిమాండ్ చేశారు. బుధవారం రైతులతో కలిసి ఆత్మకూర్‌లోని మార్కెట్‌యార్డులో సమావేశం నిర్వహించారు. చెరుకు ఫ్యాక్టరీ కెపాసిటీని నాలుగువేల టన్నులకు పెంచాలన్నారు. సీడీసీ నిధుల నుంచి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, చెరుకు ఇచ్చిన 30 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలన్నారు. చెరుకు కటింగ్, ట్రాన్స్‌పోర్టు అన్నిపోను మద్దతు ధర ఇవ్వాలన్నారు. వేరు పురుగు నష్టపరిహారం ఎకరానికి రూ.35 వేలు ఇవ్వాలని, అధిక దిగుబడి వచ్చే విత్తనాలను ఇవ్వాలని, చెరుకు రవాణా సమయంలో ప్రమాదాలకు బాధ్యత వహించాలన్నారు. పెండింగ్‌లోని బిల్లులు ఇవ్వాలని, డ్రిప్పు పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాసారెడ్డి, నర్సింహులు, ఆంజనేయులు, శివుడు, తిరుపతయ్య, నారాయణ, సంజీవరెడ్డి, రాజు రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

‘చేతి’కి చిక్కిన అచ్చంపేట



అవిశ్వాస తీర్మాన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, కౌన్సిలర్లు

మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- అనుకూలంగా 17 మంది ఓటింగ్
- బీజేపీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే..

అచ్చంపేట: జిల్లాలోని అచ్చంపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కోసం గత ఏప్రిల్ 25న వైస్ చైర్మన్ పోరెడ్డి శైలజాతో పాటు 12 మంది కౌన్సిలర్లు అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస నోటీస్ అందజేశారు. ఈమేరకు బుధవారం అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించగా.. ఆర్డీఓ మాధవి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లకు గాను అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేసిన 13 మందితో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన 2, 18 వార్డుల కౌన్సిలర్లు, 9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ సుగుణమ్మ హాజరయ్యారు. సమావేశానికి చైర్మన్‌తో పాటు ఆయనకు అనుకూలంగా ఉన్న 7, 15, 20 వార్డుల కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. చైర్మన్ నర్సింహ్మాగౌడ్‌పై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీఓ చదివి, సభ్యులను ఓటింగ్ కోరారు. (బీజేపీతో కలిపి) 16 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ ఆఫీషియో సభ్యులైన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అవిశ్వాసానికి మద్దతుగా చేతులు ఎత్తడంతో 2/3 మెజార్టీ ప్రకారం అవిశ్వాసం నెగ్గినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు త్వరలో నూతన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్ విప్‌పై చర్చ..

బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఆ పార్టీ విప్ జారీ చేసింది. కౌన్సిలర్లతో పాటు ఆర్డీఓకు విప్ పత్రాలను అందజేశారు. అయితే అవిశ్వాసానికి 24 గంటల ముందు విప్ జారీ పత్రాలను అందజేయాలనే నిబంధన ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు అవిశ్వాసం ఉండగా.. మంగళవారం 12 గంటలకు అందజేయడం వల్ల విప్ చెల్లుబాటు కాదని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ లాజిక్‌ను ఎందుకు మిస్ అయ్యారనే చర్చ సాగుతోంది.

అవిశ్వాసంలో ఎమ్మెల్యే ఓటు..

మున్సిపాలిటీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ఓటు నమోదు చేసుకున్నారు. దీంతో మొత్తం 21 మంది సభ్యులు ఓటింగ్‌కు అర్హులుగా కలెక్టర్ జాబితాను ప్రకటించారు. వాస్తవానికి కాంగ్రెస్‌కు సరిపడా బలం లేకపోయినా.. బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్ల మద్దతుతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. 2021 ఏప్రిల్ 30న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు గాను బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 6, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌన్సిలర్ అకుల లావణ్య, వైస్ చైర్మన్ పోరెడ్డి శైలజ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 8 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉన్న కాంగ్రెస్.. బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లతో అవిశ్వాసానికి సిద్ధమైంది. ఒక దశలో అవిశ్వాసం గట్టెక్కడం కష్టంగా ఉన్న తరుణంలో 2, 18 వార్డుల కౌన్సిలర్లపై ఒత్తిడి చేసి, కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో సఫలీకృతులయ్యారు. అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్న కొందరు కౌన్సిలర్లు చెయ్యిచ్చే అవకాశం ఉందని భావించిన ఎమ్మెల్యే.. ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అందరూ చర్చించుకుంటున్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్



బీజేపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనునాయక్, చందూలాల్ చౌహాన్ మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేసి, రాజకీయాలు చేయడం సరికాదన్నారు. అరెస్టయిన వారిలో రవీందర్, అమర్, బయ్యరాజు, మధు, రాంచంద్రయ్య ఉన్నారు.

‘పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి’

పెబ్బేరు రూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్‌యాదవ్ కోరారు. ఆయన బుధవారం వనపర్తి పట్టణంలోని బాలుర పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వనపర్తి జిల్లాకే వన్నె తెచ్చిన వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివిన విద్యార్థులు ముఖ్యమంత్రి స్థాయి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలయ్యారని అన్నారు. వివిధ ఉన్నత ఉద్యోగస్తులు, దేశ విదేశాల్లో పనిచేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి వారు చదివిన ఈ పాఠశాలల్లో సౌకర్యాలు సరిగా లేవని, ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో ‘మన ఊరు– మన బడి’ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల ఇదేనని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వనపర్తికి వచ్చినప్పుడు పాఠశాల బాగు కోసం రూ.కోటి అప్పట్లో ప్రకటించారన్నారు. కానీ ఇంత వరకు పూర్తిస్థాయిలో పనులు చేపట్టలేదన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే బాలుర, బాలికల పాఠశాలలను బాగు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

15న జాబ్‌మేళా

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగా భర్తీ కోసం ఈనెల 15వ తేదీన పిల్లలమర్రి రోడ్డులోని ఎంప్లాయింట్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు అధికారి మహమ్మద్ జానీ పాషా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలు కంపెనీలకు చెందిన 1,270 ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ అర్హత ఉన్న అభ్యర్థులు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసులో ఉండాలని, మేళాకు సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డు, బయోడేటాతో హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 95502 05227, 99485 68830, 96668 22717 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

తాగునీటిని సరఫరా చేయాలి



మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ పవార్

వనపర్తి: ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ తేజస్ పవార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతిని వర్షపు నీటితో కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులు శుభ్రం చేస్తూ.. శుభ్రమైన నీటిని సరఫరా చేయాలన్నారు. అవసరమైన మోతాదులో క్లోరినైజేషన్ చేయాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి మరమ్మతు చేయాలన్నారు. సమావేశంలో మిషన్‌భగీరథ ఎస్.ఈ జగన్మోహన్, ఈఈ మేఘారెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు లక్కీడిప్

వనపర్తి: గిరిజన సంక్షేమశాఖ తరపున 2024–25 విద్యాసంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన లక్కీడిప్‌కు అదనపు కలెక్టర్ ఎం.నగేష్ హాజరై విద్యార్థులను ఎంపిక చేశారు. 3, 5, 8 తరగతుల్లో మొత్తం పది ఖాళీలకు గాను 110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 3వ తరగతి సీటు కోసం 53 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. లక్కీడిప్‌లో ఆరుగురు విద్యార్థులను, ఐదో తరగతికి 40 మంది దరఖాస్తు చేసుకోగా, ఇద్దరిని, 8వ తరగతికి 17 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. ఇద్దరిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయం తరపున జీహెచ్ఎం శంకరయ్య, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లక్కీడిప్‌లో విద్యార్థులను ఎంపిక చేసి వివరాలు వెల్లడిస్తున్న అదనపు కలెక్టర్ ఎం.నగేష్

చదువుకుంటేనే జీవితంలో రాణింపు



ఒకటో తరగతిలో చేరిన బాలికకు ఓనమాలు దిద్దిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

- విద్యాసంవత్సరం ప్రారంభం రోజు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రముఖుల సందడి

వనపర్తి: విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఉన్నత విద్యనభ్యసించాలంటూ.. ప్రసంగాలు వినిపించారు. కలెక్టర్ తేజస్ పవార్ సూచించిన మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలను పచ్చని తోరణాలతో అలంకరించి, విద్యార్థులకు చదువుల పండుగను తలపించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తన సొంత గ్రామం గోపాల్‌పేట మండలం తిరుమలాపురంలోని ప్రభుత్వ పాఠశాలను, గోపాల్‌పేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల్లోని ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. చదువుకుంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, చదువులో రాణించాలని తెలియజేశారు. చిన్నారులకు యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీచైర్మన్ ఆర్.లోకనాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ పవార్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులతో గడిపారు. జిల్లా కేంద్రంలో హరిజనవాడ పాఠశాలతో పాటు తాడిపర్తి పాఠశాలను సందర్శించారు. బడిఈడు ఉన్న చిన్నారులందరినీ బడిలో చేర్పించేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సమాజంలో పౌరులంతా చొరవ చూపించాలని కోరారు. విద్యార్థులకు పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో సర్కారు బడుల్లోని సమస్యలను పరిష్కరించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.



వనపర్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చిన్నారి నృత్య ప్రదర్శన

బాలల సంక్షేమానికి చేయూత



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి. శ్రీలత

వనపర్తి: జిల్లాలో బాలల సంక్షేమానికి చేయూతనివ్వాలని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.శ్రీలత సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి భారత పౌరులనే విషయం నేటి సమాజం గుర్తుంచుకుని బాలలను చదివించాలని సూచించారు. బడిఈడు పిల్లలందరినీ చదువుకునేలా తీర్చిదిద్దటం, ప్రభుత్వంతో పాటు సమాజంలో పౌరులందరూ తన బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం స్థానికులతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తామని, పనిలోకి తీసుకెళ్లబోమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ లక్ష్మిబాయి, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి వేణుగోపాల్, ఆర్డీఎస్ సంస్థ అధ్యక్షురాలు చెన్నమ్మ థామస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్, అధికారులకు షోకాజ్ నోటీసులు

గోపాల్‌పేట: గోపాల్‌పేట మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజు, అంతకు ముందు గోపాల్‌పేట కార్యదర్శిగా పనిచేసిన ఉసేనయ్య, పీఆర్ ఏఈ భాస్కర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గోపాల్‌పేట గ్రామపంచాయతీలో అనుమతి లేని పనులకు ఎక్కువ మొత్తంలో ఎంబీ నమోదు చేసి నిధులు దుర్వినియోగం చేశారని గోపాల్‌పేట మాజీ ఉపసర్పంచ్ యాపచెట్టు శివ ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డివిజినల్ పంచాయతీ అధికారిని సమగ్ర విచారణ అధికారిగా నియమించారు. సమగ్ర విచారణ అనంతరం వీరికి నోటీసులు జారీ చేసినట్లు తెలియజేశారు.

క్లుప్తంగా

క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య


శ్వేత (ఫైల్)

లింగాల: నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని అప్పాయపల్లికి చెందిన శ్వేత (26) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల ద్వారా తెలిసిన వివరాలు.. కుటుంబ సభ్యులందరూ కలిసి మంగళవారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లివచ్చారు. కుటుంబ సమస్యల కారణంగా క్షణికావేశంలో వివాహిత తమ ఇంటికి అనుసరించుకొని ఉన్న పాత ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు కొన ఊరిపితో ఉన్న ఆమెను నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందింది. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ జగన్ మోహన్ తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి..


రాగుల మహేష్ (ఫైల్)

ఖిల్లాఘనపురం: చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని సోళీపురంలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాగుల కుర్మయ్య, గోవిందమ్మ కుమారుడు రాగుల మహేష్(26) హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఇంటి వద్ద పని చేస్తున్నాడు. ఈయనకు రెండు నెలల క్రితం వివాహమైంది. శుక్రవారం శ్రీశైలం వెళ్లి వస్తామని చెప్పి భార్య శిరీషతో పాటుగా గ్రామానికి వచ్చాడు. శనివారం శ్రీశైలం వెళ్లి వచ్చారు. మంగళవారం పొలం నిమ్మకాయలు తెంచుక వస్తానని చెప్పి వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో తమ్ముడు ఆంజనేయులు పొలం వద్ద వెళ్లి వెతికాడు. ఎక్కడా కనిపించక పోవడంతో ఫోన్ చేశాడు. రింగ్ అవుతుండటంతో అలాగే ఫోన్ చేసుకుంటూ పొలం అంతా వెతికాడు. చివరకు ఓ చెట్టుకు ఉరివేసుకుని కనిపించాడు. విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పాడు. ఆర్థిక ఇబ్బందులతో తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి కురుమయ్య పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు.

మన్నెపువాగులో పడి మహిళ మృతి

చిన్నచింతకుంట: మండలంలోని చిన్నవడ్డేమాన్ సమీపంలోని మన్నెపువాగులో పడి మహిళ మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్వ మండలం లంకాలకు చెందిన మాదిగ సంజమ్మ (50) గ్రామం నుంచి తన తల్లిగారి ఊరు చిన్నచింతకుంట మండలం లక్ష్మీదేవ్‌పూర్‌కు వస్తూ మన్నెపువాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. ఘటనా స్థలానికి చేరుకుని వాగులో నుంచి మృతదేహన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమితం ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రజల రుణం తీర్చుకోలేనిది..

- మంత్రి జూపల్లి కృష్ణారావు


అచ్చంపేట ర్యాలీలో పాల్గొన్న మంత్రి జూపల్లికృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట: ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పట్టం కట్టారని, వారి రుణం ఎప్పటికి తీర్చుకోలేనిదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం ఎంపీ మల్లు రవి విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చౌరస్తాలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. దొరల రాచరిక, అవినీతి పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎన్ని అడ్డంకులు వచ్చిన తూచ తప్పకుండా అమలు చేసి తీరుతారని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేశామని, రూ.5లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. రైతు రుణమాఫీ ఆగస్టు15 నాటికి రూ.2లక్షలు చేసి తీరుతామన్నారు. సాగునీటికి సంబంధించి పెండింగ్‌లోని కేఎల్‌ఐ, పాలమూరు–రంగారెడ్డి, అచ్చంపేట లిఫ్ట్ చేస్తామన్నారు. పింఛన్లు దశల వారీగా చేస్తామని, కేసీఆర్ గొప్పలు చెప్పి ఏమీ చేస్తారని, ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుపాలు అవుతారని, వీరికి పోయే కాలం దగ్గర పడిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, తెలంగాణ రాష్ట్రం వచ్చే ముందు ధనిక రాష్ట్రమని, ఇప్పుడు అప్పులు రాష్ట్రంగా మార్చారన్నారు. బీఆర్‌ఎస్ హయంలో చేసిన రూ.8లక్షల కోట్ల అప్పులను మా చేతిలో పెట్టి పోయారని, బంగారు పల్లెం చేసి ఇచ్చామని చెబుతున్న బీఆర్‌ఎస్ అప్పులు ఇచ్చిందన్నారు. ఏడాదికి రూ.60వేల కోట్ల వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, వడ్డీ కట్టేందుకు అప్పులు చేయాల్సి వస్తోందని వాపోయారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, గోపాల్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ కమాండెంట్

- సిబ్బంది వ్యక్తిగత విచారణలో లంచం డిమాండ్
- రిటైర్డ్ ఏఆర్ ఎస్‌ఐ ద్వారా రూ.50వేల నగదు తీసుకుంటుండగా పట్టివేత


ఏసీబీకి పట్టుబడిన అసిస్టెంట్ కమాండెంట్, రిటైర్డ్ ఏఆర్ ఎస్‌ఐ

ఎర్రవల్లిచౌరస్తా: పదో బెటాలియన్‌లోని ఓ కానిస్టేబుల్ వ్యక్తిగత విచారణ ఘటనలో అసిస్టెంట్ కమాండెంట్ లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పదో బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం.గోవర్ధన్ యొక్క వ్యక్తిగత విచారణలో భాగంగా ప్రత్యేక అధికారిగా ఇటీవల ఉన్నతాధికారులు అసిస్టెంట్ కమాండెంట్ నరసింహస్వామిని నియమించారు. ఈ క్రమంలో మౌఖిక విచారణలో భాగంగా బాధితుడికి అనుకూలంగా సాయంచేస్తానని చెప్పి రిటైర్డ్ ఏఆర్ ఎస్‌ఐ అబ్దుల్ వహబ్ ద్వారా రూ.50వేల లంచం డిమాండ్ చేయగా.. బాధితుడు అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు ఒప్పందం ప్రకారం బుధవారం రాత్రి నగదును ఇవ్వగా ఏసీబీ అధికారులు ఇరువురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను నాంపల్లి ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపర్చి రిమాండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు.

హత్య కేసులో నిందితులకు యావజ్జీవ

కోస్గి: మండలంలో రెండేళ్ల క్రితం జరిగిన హత్య కేసులో నేరం రుజువైనందున యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు బుధవారం కేసు వాదోపవాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. మండలంలోని బొల్వోన్‌పల్లికి చెందిన మృతుడు దండు రాజు(30) 21ఏప్రిల్, 2022 రోజున గ్రామంలో వీధి నాటకానికి వెళ్లాడు. 22న తెల్లవారుజామున నాటక స్థలం నుంచి ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిపోయాడు. అదేరోజు ఉదయం 6 గంటల సమయంలో గ్రామ మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి పొలం వద్ద ఉన్న పంప్ హౌజ్ దగ్గర రాజుపై అదే గ్రామానికి చెందిన అంజిలమ్మ, ఆమె అత్త గోవిందమ్మ కర్రెలతో దాడి చేస్తున్నారు. మృతుని అన్న సత్యప్ప దాడి చేస్తున్న మహిళలను వారించాడు. తన తమ్ముడిని ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించాడు. మేమందరం వీధి నాటకం వద్ద ఉండగా తెల్లవారుజామున నీ తమ్ముడు ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న మా అమ్మాయిని లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించాడు. తప్పించుకొని వచ్చి మా అమ్మాయి విషయం చెప్పిందన్నారు. దాడిలో గాయపడిన రాజును కోస్గి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. ఈ క్రమంలో దాడి జరిగిన 24 గంటల వ్యవధిలోనే రాజు నిద్రలోనే చనిపోయాడు. ఈ ఘటనపై అప్పటి ఎస్‌ఐ జగదీశ్వర్ కేసు నమోదు చేయగా, సీఐ జనార్దన్ సమగ్ర దర్యాప్తు అనంతరం నివేదికను కోర్టుకు సమర్పించారు. పీపీ ఆకుల బాలప్ప 15 మంది సాక్షులను విచారించి వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు జరిమానా విధించారు.

ఉల్లి ధర పైపైకి..

- గరిష్టంగా రూ.3,400, కనిష్టంగా రూ.3వేలు


అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఉల్లి బస్తాలు

దేవరకద్ర: సీజన్ ముగిసిన తర్వాత దిగుబడులు తగ్గిన అనంతరం ఉల్లి ధర ఎగబాకతున్నది. ఈ ఏడాది జనవరి నుంచి మే నెల మొదటి వారం వరకు రూ.2వేలు దాటని ఉల్లి ధర నెల మిగతా మూడు వారాలలో రూ.2400 నుంచి రూ.2600 వరకు పలికింది. జూన్ మొదటి వారంలో కూడా అవే ధరలు నమోదయ్యాయి. బుధవారం ఒక్కసారిగా ఉల్లి ధరలు పైకి ఎగబాకాయి. ఏకంగా గరిష్టంగా రూ.3,400, కనిష్టంగా రూ.3వేల వరకు ధరలు వచ్చాయి. సీజన్ ముగిసిన తర్వాత ధరలు పెరిగినా రైతులకు ఎలాంటి లాభం లేదని వ్యాపారులకే లాభాలు వస్తున్నాయని పలువురు అంటున్నారు. మార్కెట్‌కు ఉల్లి ఎక్కువగా రాక పోవడంతో చాలా మంది వ్యాపారులు ముందుగానే ఇతర మార్కెట్‌ల నుంచి కొనుగోలు చేసిన ఉల్లిని దేవరకద్ర మార్కెట్‌లో విక్రయించారు. 45 కేజీల బస్తా ధర రూ.1700 నుంచి రూ.1500 వరకు అమ్మకాలు సాగించారు. ఇక కొంత మంది రైతులు పొలాల వద్ద నిల్వ చేసుకున్న ఉల్లిని అమ్మకానికి తెచ్చినా మార్కెట్‌లో వేలంలో పెట్టకుండా నేరుగా విక్రయించుకున్నారు. మార్కెట్‌లో ధరలు తక్కువ వస్తాయని ఇతర ఖర్చులు తడిసి మోపెడు అవుతాయని భావించిన రైతులు ఉల్లి బస్తాలను ట్రాక్టర్‌లపై తెచ్చి మార్కెట్ బయటే అమ్ముకున్నారు. మార్కెట్‌లో మాత్రం లావాదేవీలు జరగలేదు.

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

మానవపాడు: జాతీయ రహదారిపై–44పై బోరవెల్లి స్టేజీ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీస్‌లు, పెట్రోలింగ్ సిబ్బంది కథనం మేరకు.. ఇటిక్యాల మండలం చాగాపురంనకు చెందిన పాస్టర్ డానియేల్(52), తన కుమారుడు జాకోబ్‌ను కర్నూల్‌లోని ఓ ఆస్పత్రిలో చూయించేందుకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో మానవపాడు మండలం బోరవెల్లి శివారుప్రాంతంలో వారి వాహనంలో పెట్రోల్ అయిపోయింది. దీంతో జాకోబ్ పెట్రోల్ తీసుకురావడానికి వెళ్లాడు. కాగా పాస్టర్ డానియేల్ తమ వాహనం పక్కనే నిల్చుని ఉన్నాడు. ఈ సమయంలోనే అతడిని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. కొన ఊపిరితో ఉండగా గమనించిన పెట్రోలింగ్ సిబ్బంది ఆయనకు సీపీఆర్ చేశారు. హైవే అంబులెన్స్‌లో కర్నూల్‌కు తరలించారు. కాగా అక్కడ ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.

రైతులపై అడవి పంది దాడి

కేటీదొడ్డి: రైతులపై అడవి పంది దాడి చేసి గాయపరిచిన ఘటన కేటీదొడ్డి మండలంలోని గంగన్‌పల్లిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మౌలాలి, పొంటన్న, మరికొందరూ తమ పొలంలో పనిచేస్తుండగా వారిపై అడవి పంది దాడి చేసింది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గద్వాల ఆస్పత్రికి తరలించారు.

ఇసుక నిల్వలు సీజ్



మదనాపురం: మండలంలోని గోపన్‌పేటలో బుధవారం అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నాయని తహసీల్దార్ అబ్రహంలింకన్‌కు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. దీంతో సమీపంలో నిల్వ ఉన్న చోటుకు అధికారుల బృందం వెళ్లి గుర్తించారు. దాదాపు 144 ట్రాక్టర్ల ఇసుకను కుప్పలుగా వేశారని అధికారులు చెప్పారు. ఎస్ శేఖర్‌రెడ్డి, ఆర్‌ఐ రాజేశ్వరి సమక్షంలో నిల్వలను సీజ్ చేశారు.

సీనియార్టీ జాబితా విడుదల

- ఎస్‌ఏ హిందీ, తెలుగు, ఉర్దూ, పీడీల అప్‌గ్రేడేషన్
- ఎల్‌ఎఫ్ఎల్ ప్రమోషన్లు హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్


సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకుంటున్న పండిట్, పీఈటీలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల ప్రమోషన్లు, పదోన్నతుల ప్రక్రియ వడివడిగా కొనసాగుతుంది. బుధవారం సాయంత్రం నాటికి హెచ్‌ఎంలకు ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ ప్రక్రియ దాదాపు పూర్తి కావడంతో స్కూల్ అసిస్టెంట్ల ప్రక్రియ ప్రారంభమైంది. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ సంబంధించిన సీనియార్టీ జాబితాను వెలువరించినట్లు డీఈఓ రవీందర్ ప్రకటనలో పేర్కొన్నారు. జాబితా www.palamurubadi.in వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఈ సీనియార్టీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే గురువారం ఉదయం 10గంటలలోపు తెలపాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో అభ్యంతరాలకు సంబంధించి పూర్తి ఆధారాలతో ఇవ్వాలని సూచించారు. ప్రక్రియ పూర్తయిన వెంటనే అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పదోన్నతులకు కల్పించేందుకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డీఈఓ తెలిపారు. ప్రమోషన్లకు అర్హులు 1983 నుంచి 2000 డీఎస్సీ మధ్య నియామకం అయిన వారు మాత్రమే. ఈ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు తమ పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో ఉదయం 9గంటల నుంచి 2గంటల మధ్య హాజరుకావాలని సూచించారు. ఎస్సెస్సీ, ఇంటర్ మెమో, డీఎడ్, టీటీసీ సరిఫికెట్లు, ఉపాధ్యాయ నియామకపత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పీహెచ్‌సీ ఉంటే సంబంధిత ధ్రువపత్రంతో రావాలని సూచించారు.

సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆలయంలో చోరీ


పంచనామ నిర్వహిస్తున్న పోలీసులు

కోస్గి: ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన ఘటన మండలంలోని మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముంగిమళ్ల రామాస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ ప్రధాన గేటును విరగొట్టి చొరబడ్డారు. 5 కెమెరాలను ధ్వంసం చేసి హుండీని ఎత్తుకెళ్లారు. ఆలయ సమీపంలోనే హుండీని పగులగొట్టి నగదుతో పరారయ్యారు. రూ.20 వేలకు పైగా నగదు ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఇదే ఆలయంలో హుండీని ధ్వంసం చేసి చోరీకి పాల్పడుతున్న ఘటన ఇది మూడోసారి కావడం విశేషం. గతేడాది రెండోసారి చోరీ జరగడంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నిఘా కోసం 5 కెమెరాలు ఏర్పాటు చేశారు. తాజాగా కెమెరాలను సైతం ధ్వంసం చేసి మూడోసారి చోరీ జరగడం సర్వత్ర చర్చనీయాంశమైంది. గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలు సేకరించారు. సీసీ కెమెరాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వంశీచంద్‌రెడ్డిని కలిసిన నాయకులు


నాయకులతో సమావేశమైన వంశీచంద్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డిని బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులతో వంశీచంద్‌రెడ్డి సమావేశమయ్యారు. నియోజకవర్గం, మండలాల్లో పార్టీని మరింతగా బలోపేతం చేయడంపై నాయకులతో చర్చించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జహీర్ అఖ్తర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD., MAHABUBNAGAR

INDEPENDENT AUDITORS REPORT
To The Members of
District Cooperative Central Bank Ltd, Mahabubnagar,
Report on the Audit of the Financial Statements

Opinion

We have audited the accompanying financial statements of District Cooperative Central Bank Limited, Mahabubnagar ("the Bank"), which comprise the Balance sheet as at March 31, 2024, the Statement of Profit and Loss for the year then ended, and Notes to the financial statements, including a summary of significant accounting policies, incorporating the returns of Head office and 21 branches for the year in accordance with the Banking Regulation Act, 1949 and Guidelines issued by NABARD. Our responsibility is to express an opinion on these Financial Statements based on our audit.

We have conducted our audit in accordance with Auditing Standards generally accepted in India. We believe that our audit provides a reasonable basis for our opinion. On the basis of audit procedures and as required by Section 31 of the Banking Regulation Act, 1949 (as applicable to State and District Central Co Operative Banks) we report that :

*We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purposes of our audit and have found them to be satisfactory.

In our opinion and to the best of our information and according to the explanation given to us, the accompanying financial statements give the information required by the Banking Regulation Act, 1949, in the manner so required for bank and give a true and fair view in conformity with the accounting policies generally accepted in India of the state of affairs in case of the Balance Sheet as at 31.03.2024 and true balance of profit /loss for the year ended on that date.

Responsibilities of Management and those Charged with Governance for the Financial Statements

Management is responsible for the preparation of the financial statements in accordance with Banking Regulation Act, 1949 and Guidelines issued by NABARD and for such Internal control as management determines is necessary to enable the preparation of financial statements that are free from material misstatement, whether. due to fraud or error.

In preparing the financial statements, management is responsible for assessing the Bank's ability to continue as a going concern, disclosing, as applicable, matters related to going concern and using the going concern basis of accounting unless management either intends to liquidate the Bank or to cease operations, or has no realistic alternative but to do so. Those charged with governance are responsible for overseeing the entity's financial reporting process.

Auditor's Responsibilities for the Audit of the Financial Statements

Our responsibility is to conduct an audit of the Bank's financial statements in accordance with Standards on Auditing and to issue an auditor's report. Those standards require that we plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free of material misstatements. An audit includes examining on a test basis, evidence supporting the amounts and disclosures in the financial statements. An audit also includes assessing the accounting principles used and significant estimates by the Management as well as evaluating the overall financial statement presentation. We are independent of the Bank in accordance with the ethical requirements in accordance with the requirements of the Code of Ethics issued by ICAI and the ethical requirements as prescribed under the laws and regulations applicable to the Bank.

Report on Other Legal and Regulatory Requirements

We have obtained necessary information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit and have found to be satisfactory.

The transactions of the bank which have come to our notice have been within the competence of the bank.

In our opinion, proper books of account as required by Law have been kept by the bank so far, as appears from our examination of those books and proper returns adequate for the purpose of our audit have been received from the branches of the bank.

For Y TIRUPATHAIAH & CO., Chartered Accountants
FRN 004429S

Place: Mahabubnagar
Date : 27.04.2024

Ch. Phani Venkateswara Rao Partner
MRN: 264290, UDIN: 24264290BKAEXO4617

BALANCE SHEET AS ON 31st March 2024

CAPITAL & LIABILITIES	Sch No	As at 31-03-2024	As at 31-03-2023
Capital	1	99,13,23,480.00	95,47,55,045.00
Reserves and Surplus	2	52,64,03,000.28	40,86,18,493.48
Deposits	3	3,72,61,12,691.63	3,39,32,00,624.36
Borrowings	4	6,82,75,79,804.26	6,24,66,00,310.00
Other Liabilities and Provisions	5	69,25,52,371.19	49,02,30,614.31
Total		12,76,39,71,347.36	11,49,34,05,087.15
ASSETS	**Sch No**	**As at 31-03-2024**	**As at 31-03-2023**
Cash Balances with Reserve Bank of India	6	3,27,76,018.00	5,37,69,383.00
Balances with Banks & Money at Call and Short Notice	7	1,02,20,42,433.47	95,80,93,023.06
Investments	8	1,08,33,31,405.00	1,01,25,85,355.00
Loans and Advances	9	10,10,99,51,970.86	9,01,06,63,162.42
Fixed Assets	10	8,00,61,956.14	8,89,97,382.54
Other Assets	11	43,58,07,563.89	36,92,96,781.13
Total		12,76,39,71,347.36	11,49,34,05,087.15
Contingent Liabilities	12	14,90,78,084.56	8,30,51,220.94
Accounting Policies	17		
Notes on Accounts	18		

This is the Balance Sheet referred to in our report of even date

Statement of Profit and Loss for the year ended 31st March 2024

Income	Sch No	Year ended 31-03-2024	Year ended 31-03-2023
Interest Earned	13	98,62,43,000.68	87,75,62,027.44
Other Income	14	3,51,91,747.59	2,86,13,032.65
Provisions Written back	14	91,61,600.63	
Total		1,03,05,96,348.90	90,61,75,060.09
Expenditure	**Sch No**	**Year ended 31-03-2024**	**Year ended 31-03-2023**
Interest Expended	15	53,81,05,452.13	47,61,51,351.47
Operating Expenses	16	31,37,04,858.97	29,86,83,036.68
Provisions and contingencies		6,27,00,000.00	6,43,24,751.81
Total		91,45,10,311.10	83,91,59,139.96
Profit/Loss		**Year ended 31-03-2024**	**Year ended 31-03-2023**
Net profit/Loss(-) for the year			
Profit / Loss (-) brought forward		11,60,86,037.80	6,70,15,920.13
Total		11,60,86,037.80	6,70,15,920.13
APPROPRIATION OF PROFIT			
Reserve Fund		-	3,84,50,884.58
Agriculture Credit Stabilization Fund		-	1,00,52,388.02
Dividend Equalization Fund		-	1,00,52,388.02
Education Fund		-	2,00,000.00
Investment Fluctuation Fund		-	82,60,259.51
Total			6,70,15,920.13

This is the Profit & Loss Account referred to in our report of even date

For THE DCC BANK LTD., MAHABUBNAGAR

CHIEF EXECUTIVE OFFICER DIRECTOR DIRECTOR PRESIDENT

For Y TIRUPATHAIAH & CO.,
Chartered Accountants
FRN 004429S

Ch. Phani Venkateswara Rao, Partner
MRN: 264290, UDIN: 24264290BKAEXO4617

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థికి తీవ్ర గాయాలు

జడ్చర్ల: రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాలు ఇలా.. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మొట్లంపల్లి చెందిన వడ్ల భానుతేజ మహబూబ్‌నగర్‌లో ఉంటూ ఎంబీబీఎస్ విద్యనభ్యసిస్తున్నాడు. మిత్రుడు హరిద్వార్‌తో కలిసి స్కూటీపై పని నిమిత్తం జడ్చర్ల నుంచి భూత్పూర్ వైపు వెళ్తుండగా వెనుక నుంచి ప్రైవేట్ బస్సు స్కూటీని ఢీకొట్టింది. వెనుక కూర్చున్న వడ్ల భాను తేజ కాళ్లు, తలకు తీవ్రంగా గాయలయ్యాయి. చికిత్స కోసం ఏనుగొండ ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జూరాలకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



ధరూరు: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం వస్తున్న ఇన్‌ఫ్లో స్వల్పంగా పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు బుధవారం 7,735 క్యూసెక్కులకు వస్తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. వారం రోజులుగా ఎగువ నుంచి స్వల్పంగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. జూరాల ప్రాజెక్టులో 6.202 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి 154 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

కొల్లాపూర్ వాసికి ఫిజిక్స్‌లో డాక్టరేట్


అజయ్‌కుమార్

కొల్లాపూర్: పట్టణానికి చెందిన అజయ్‌కుమార్‌కు ఫిజిక్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. రిటైర్డ్ ప్రొఫెసర్ శివకుమార్ పర్యవేక్షణలో లిథియం అయాన్ ఆధారిత నానోమిశ్రమ పాలీమర్ బ్లెండ్ ఎలక్ట్రోలైట్స్ అంశంపై పరిశోధనలు చేసి పీహెచ్‌డీ పూర్తిచేశారు. అజయ్‌కుమార్ ప్రస్తుతం గద్వాల ప్రభుత్వ పాల్‌టెక్నిక్ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఓయూ నుంచి డాక్టరేట్ పొందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.